నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 20 అక్టోబర్ 2023 పేజీలు 8

ఎఫ్ఎల్‌సి కార్యక్రమాన్ని

## కలెక్టర్ పరిశీలన


విజిటర్ రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న కలెక్టర్

కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి: ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమాన్ని గురువారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఫ్ఎల్‌సీ కార్యక్రమం 4వరోజుకు చేరుకుందన్నారు. అనంతరం విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం విజిటర్ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఆమె వెంట ఈవీఎం నోడల్ అధికారి నాగరాజునాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి ఉన్నారు.

## రానున్నది కురుక్షేత్ర యుద్ధం...

# తోడేళ్లను తరిమేద్దాం..!


మాట్లాడుతున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి

- మీ బిడ్డ జగన్ దోపిడి, స్కాంల పాలన అందించడం లేదు
- బాబు అండ్ కో అమరావతి భూములను దోచేసింది
- పేదల అభ్యున్నతి 99 హామీలను నెరవేర్చా
- చంద్రబాబులా జన్మభూమి కమిటీలకు దోచిపెట్టలేదు
- నేరుగా ఈ పథకాలన్నీ మీఖాతాల్లోకే పంపాను
- బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి నా లక్ష్యం
- కుప్పంలో చంద్రబాబు పాలనపై చీదరిస్తున్నారు
- రైతులను, పొదుపు మహిళలను మోసం చేసిన వారు మనకొద్దు
- జగనన్న చేదోడు కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

మిగతా 7లో







నిరాశ మిగిల్చిన

## జగన్ పర్యటన



- దృష్టంతా ఎన్నికలపైనే
- ప్రతిపక్షంపై విమర్శనాస్త్రాలు
- చంద్రబాబు ప్రభుత్వాన్ని గజదొంగల ముఠాగా అభివర్ణన
- కరవు పరిస్థితులపై మాట మాత్రంగానైనా కనిపించని స్పందన
- పెండింగ్ ప్రాజెక్టులైన వేదవతి, ఆర్డీఎస్‌లు స్పృషించని ప్రసంగం
- గుండ్రేవుల మాటెత్తని వైనం
- అధికారంలో ఏ పార్టీ ఉన్నా పశ్చిమ ప్రాంతానికి కనిపించని న్యాయం

కర్నూలు, మేజర్ న్యూస్‌బ్యూరో విభజిత ఆంధ్రప్రదేశ్‌లో కరవుకు చిరునామాగా మారిన కర్నూలు జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కరవు ఛాయలను పారద్రోలే ఒక్క పథకాన్నీ ప్రకటించలేదు. తాజాగా వర్షాలు

మిగతా 2లో


మాజీ ఎమ్మెల్యే బివిని అడ్డుకుంటున్న పోలీసులు

సీఎం పర్యటనకు వ్యతిరేకంగా

## టీడీపీ నిరసన

- ప్లకార్డులు, నల్లబ్యాడ్జీలతో ప్రదర్శన
- అడ్డుకున్న పోలీసులు, స్టేషన్‌కు తరలింపు
- మాజీ ఎమ్మెల్యే బి.వి హౌస్ అరెస్టు

2లో

## స్కందమాతగా దర్శనమిచ్చిన అమ్మవారు

వార్త 5లో

## అర్హులైన లబ్ధిదారుల ఖాతాలకు నగదు జమ

వార్త 8లో

## చంద్రబాబుకు న్యాయం కావాలంటూ భిక్షాటన

వార్త 8లో

శేష వాహనంపై

## దేవదేవులు




- స్కందమాతగా భ్రమరాంబదేవి
- శ్రీశైలంలో శోభాయమానంగా దసరా ఉత్సవాలు
- నేడు కాత్యాయని అలంకారంలో అమ్మవారు,స్వామి వారికి హంస వాహన సేవ

మిగతా 2లో

సూర్య



# నిరాశ మిగిల్చిన జగన్ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

కురవక కరవు మేఘాలు కమ్ముకున్న కర్నూలు జిల్లా రైతాంగానికి ఊరటనిచ్చే ఒక్క మాటా ఆయన నోటి నుండి రాలేదు. కరవు జిల్లాగా ప్రకటించే అంశాన్ని కనీసం ప్రస్తావించలేదు. కరవు కారణంగా ప్రతి ఏటా వలస పోతున్న ప్రజలకు అండగా నిలిచే ఒక్క పథకాన్నీ ఆయన ప్రకటించలేదు. ఎన్నికల నేపథ్యంలో వరాల జల్లులు కురుస్తాయని ఆశించిన ఈ జిల్లాకు అలాంటి చేదోడు లభించలేదు. చేదోడు పథకం కింద 3,25,020 మంది అర్హులైన రజక, నాయీబ్రాహ్మణ, టైలర్లకు 325.02 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గురువారం బటన్‌నొక్కి విడుదల చేశారు. ఈ సందర్భంగా గంటకు పైగా సుదీర్ఘప్రసంగం చేసిన ఆయన ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేదవర్గాలంటూ పదేపదే ప్రస్తావిస్తూ వారిని ప్రసన్నం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలే చేశారు. రాబోయే ఎన్నికల్లో వారిదే కీలకపాత్ర అన్నట్లుగా ఆయన ప్రసంగం సాగింది. వారిని ఆకట్టుకోగలిగితే విజయం తమదేనన్నట్లుగా ఆయన వ్యవహరించడం విశేషం.

నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఏ వర్గాలకు ఎన్ని వేల కోట్ల రూపాయలు బటన్‌నొక్కి ఇచ్చారన్నది ఆయన పదేపదే చెప్పుకున్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ చంద్రబాబునాయుడును లక్ష్యంగా చేసుకుని ఆయన విమర్శనాస్త్రాలు సంధించారు. అప్పటి ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి తేడా చూడండంటూ అరిగిపోయిన గ్రాంఫోన్ రికార్డులా చెప్పుకొచ్చారు. అప్పటి చంద్రబాబు ప్రభుత్వాన్ని గజదొంగల ముఠాతో పోల్చిన ఆయన కేవలం ముఖ్యమంత్రి మారితేనే కోట్లాది మందికి వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందిందని చెప్పుకొచ్చారు. రాబోయే ఎన్నికలను కురుక్షేత్ర యుద్ధంతో పోల్చిన ఆయన కౌరవులందరూ ఏకమవుతారని, తాను మాత్రం మిమ్మల్ని, ఆపైనున్న దేవుడినే నమ్ముకుంటున్నానని చెప్పారు. మీ ఇంట్లో మీ బిడ్డ కారణంగా మంచి జరిగిందా? లేదా? అన్నది కొలమానంగా తీసుకుని ఓట్లేసి ఆశీర్వదించాలని జగన్మోహన్‌రె డ్డి పదేపదే కోరుతూ చేదోడు పథకం నిధుల పంపిణీ కార్యక్రమాన్ని చక్కగా ఎన్నికల ప్రచారానికి ఉపయోగించేసుకున్నారు. కానీ, ఈ జిల్లాకు మాత్రం సిఎం జగన్ ఒక్కరోజు పర్యటన నిరాశనే మిగిల్చింది.

కర్నూలు జిల్లాలో ఇటీవలే ఆయన రెండుసార్లు పర్యటించారు. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుల నుండి పశ్చిమ ప్రాంతంలోని 68 చెరువులకు నీటిని అందించే పథకాన్ని ప్రారంభించేందుకు ఆయన పత్తికొండలో పర్యటించారు. మళ్లీ ఇప్పుడు చేదోడు పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందించే కార్యక్రమానికి ఎమ్మిగనూరులో శ్రీకారం చుట్టారు. ఉమ్మడి కర్నూలులో జిల్లా పశ్చిమ ప్రాంతం కరవుకు కేరాఫ్ అడ్రస్‌గా మిగిలిపోయిందని తెలిసినా, జిల్లాలో విభజన తర్వాత పశ్చిమప్రాంతంతో ఏర్పాటైన ఈ జిల్లా రైతాంగం తీరని కష్టాలతో ఉరికొయ్యలను ఉయ్యాలలుగా మార్చుకుని బలవన్మారణాలకు పాల్పడుతున్నారన్నది తెలిసినా వారి కష్టాలను తీర్చే ఒక్క పథకాన్నీ ముఖ్యమంత్రి ప్రకటించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కనీసం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులనైనా పూర్తి చేస్తామన్న మాట కూడా ఆయన నోటి వెంట వెలువడకపోవడం ఈ ప్రాంత ప్రజలను నిరుత్సాహపరిచినట్లేననడంలో ఎలాంటి సందేహం లేదు.

పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడం కారణంగా ఆగిపోయిన వేదవతి, ఆర్డీఎస్ కుడికాలువ పనులను ఆయన మాట మాత్రంగా కూడా స్పృషించలేదు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కర్నూలు జిల్లాలో జలదీక్ష చేసిన సందర్భంగా తాము అధికారంలోకి వస్తే నిర్మించి తీరుతామంటూ హామీ ఇచ్చిన గుండ్రేవుల రిజర్వాయర్ గురించి కూడా ఆయన తన సుదీర్ఘప్రసంగంలో ప్రస్తావించలేదు. ఎమ్మిగనూరు సమీపంలోనే నిరుపయోగంగా ఉన్న గురురాఘవేంద్ర ప్రాజెక్టును తిరిగి ఉపయోగంలోకి తీసుకువస్తామన్న మాట కూడా చెప్పలేకపోయారు. తమ కళ్లెదుటే ప్రవహిస్తున్న తుంగభద్ర జలాలు ప్రతి ఏటా వందలాది టిఎంసిలు వృధా అవుతున్నా పంటలకు మాత్రం వరుణుడిపైనే ఆధారపడుతూ ఒట్టి కరవుతోనో, పచ్చి కరవుతోనే నష్టపోతున్న రైతాంగానికి గుండె ధైర్యం కలిగించే మాట ఒక్కటీ ముఖ్యమంతి నోటి వెంట రాకపోవడం ఏమిటన్నది పెద్ద ప్రశ్నగా మిగిలిపోయింది. వ్యక్తిగత పథకాలతో అందుతున్న లక్షల రూపాయల సహాయాల గురించి పదేపదే చెప్పుకునేందుకే తప్ప ఈ ప్రాంత అభివృద్ధిపై తమకు ఎంత మాత్రం శ్రద్ధ లేదన్నది ఆయన ప్రసంగం నిరూపించింది. ఈ ఏడాది నెలకొన్న కరవు పరిస్థితులను కూడా ఆయన ప్రస్తావించలేదు. రైతాంగాన్ని ఆదుకుంటామని, ఈ ప్రాంతాన్ని కరవు ప్రాంతంగా ప్రకటించి అవసరమైన సహాయాన్ని అందిస్తామన్న, అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎందుకు ప్రకటించలేకపోయారు, ఆయనకు ఆ మాత్రం సమాచారాన్ని కూడా ఇక్కడి నేతలు అందించలేకపోయారా? అన్న ప్రశ్నలకు ప్రస్తుతానికి సమాధానం దొరకడం లేదు.

రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి న్యాయం జరగడం లేదన్నది అక్షరసత్యం. వృధాగా పోతున్న తుంగభద్ర జలాలను వినియోగించుకునేందుకు అనేక అవకాశాలున్నా ప్రస్తుత, గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూనే ఉన్నాయి. తుంగభద్రలో అక్కడక్కడా సర్ఫేస్ చెక్ డ్యాంలు కట్టుకోవాలంటూ బ్రిజేష్ ట్రైబ్యునల్ సూచించినా గత ప్రభుత్వాలో పట్టించుకోలేదు, ప్రస్తుత ప్రభుత్వం అది తన పని కాదన్నట్లుగానే వ్యవహరిస్తోంది. వేదవతి, ఆర్డీఎస్, గుండ్రేవుల లాంటి ప్రాజెక్టులతో పాటు తుంగభద్ర జలాలను ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి తరలించగ లిగితే లక్షలాది ఎకరాల పంటపొలాలు సస్యశ్యామలమవడం ఖాయమన్నది తెలిసినా ఎందుకో ఈ నిర్లక్ష్యం అర్థం కావడం లేదు. రాష్ట్ర విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే గుండ్రేవుల కడతామంటూ హామీ ఇచ్చిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జలదీక్ష పేరుతో నిరాహారదీక్ష చేస్తూ గుండ్రేవులపై హామీ ఇచ్చిన ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కూడా ఈ ప్రాజెక్టు వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ప్రస్తుతం జిల్లాల విభజన తర్వాత రాష్ట్రంలో అత్యంత పేద జిల్లాగా నిలిచిపోయిన కర్నూలు జిల్లా పశ్చిమప్రాంతానికి ఎప్పుడు న్యాయం జరుగుతుందన్నది మాత్రం సమాధానం దొరకని ప్రశ్నగానే మిగిలిపోతోంది.

### 2024 ఎన్నికల్లో జగన్‌కు

## ప్రజలు తగిన బుద్ధి చేబుతారు...

### టీడీపీ ఇంచార్జీ శ్యాంబాబు



ఇంటింటి ప్రచారం చేస్తున్న టీడీపీ ఇంచార్జీ

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** 2024 ఎన్నికల్లో సీఎం జగన్‌కు ప్రజలు తగిన బుద్ధి చేబుతారని టీడీపీ ఇంచార్జీ కె.ఈ శ్యాంబాబు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 17వ వార్డులో మాజీ వార్డు మెంబర్ హరినాథ్ అధ్యక్షతన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం టీడీపీ ఇంచార్జీ కె.ఈ శ్యాంబాబు మాట్లాడుతూ,స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడును అక్రమంగా కేసులో ఇరికించి జగన్మోహన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలతో ప్రజాక్షేత్రంలో వస్తున్న బాబుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఇది ఓర్వలేకనే కేసులో ఇరికించడం జరిగిందన్నారు. అనంతరం స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బాబును అక్రమంగా అరెస్టు చేశారని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల యువత అధ్యక్షుడు శ్రీకాంత్ చౌదరి, శ్రీనివాస్ గౌడు, ఉచ్చురప్ప బీటి గోవిందు, మీరా హుస్సేన్, రవి, తదితరులు పాల్గొన్నారు.

### సీఎం పర్యటనకు వ్యతిరేకంగా

## టీడీపీ నిరసన

**ఎమ్మిగనూరుటౌన్ , మేజర్‌న్యూస్ :** ఎమ్మిగనూరుకు జగనన్న చేదోదవు పంపిణీ కిఆర్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో టీడీపీ నాయకులు ఎమ్మిగనూరుకు జగన్ ఏం చేశారంటూ ఆందోళన వ్యక్తం చేస్తే కార్యక్రమానికి శ్రీకారం చూట్టారు. గురువారం ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బీ.వీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ప్లకార్డులు, నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఎమ్మిగనూరులో ఆర్డీఎస్ ప్రాజెక్టు, టెక్స్‌టైల్ పార్క్, తాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని, యువతకు జాబ్ క్యాలెండర్, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసి ఎమ్మిగనూరులో పర్యటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమాచారం అందుకొని రంగంలో దిగిన పోలీసులు మాజీ ఎమ్మెల్యే బీ.వీని హౌస్ అరెస్టు చేశారు. అలాగే టీడీపీ నాయకులను అడ్డుకొని వారిని అదుపులో తీసుకున్న పోలీసులు వ్యాన్‌లో స్టేషన్‌కు తరలించారు. సీఎం డౌన్..డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బి.వి మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా సీఎం జగన్ కక్షసాధింపు పాలన తప్పా అభివృద్ధి పనులు ఎక్కడ చేపట్టలేదన్నారు. కరువు ఏర్పడి అన్నదాతలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే దాఖలాలు లేవన్నారు. సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి ఎమ్మిగనూరు రైతాంగాన్ని



ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల ఎన్నికలో ఓటమి భయంలో అక్రమ అరెస్టులకు నాంది పలికారన్నారు. చంద్రబాబును అక్రమంగా కేసులు బనాయించి జైల్లో పెట్టి వైసీపీ నాయకులు ఆనందాన్ని పోందుతున్నారని మండిపడ్డారు.



టీడీపీ నాయకులను వాహనంలో స్టేషన్ కు తరలిస్తున్న పోలీసులు

# శేష వాహనంపై దేవదేవులు



**శ్రీశైలం, మేజర్‌న్యూస్ :** శివ నామస్మరణతో శ్రీశైల క్షేత్రం మార్మోగితోంది.ఓంకార నాదాలు,డమరుక ధ్వనులు, సాంస్కృతిక కళా రూపాలు, కోలాటాలు, మంగళ వాయిద్యాలు,డ్రమ్స్ వాయిదాల మధ్య శ్రీశైలంలో దసరా మహెూత్సవాలు అత్యంత



వైభవంగా, రమణీయంగా సాగుతున్నాయి.వివిధ రూపాల్లో ఆయా వాహన సేవలపై విహరిస్తున్న మహిమాన్వితమైన శ్రీ స్వామి,అమ్మవార్లను దర్శించుకుని భక్తులు పునీతులు అవుతున్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం అమ్మవారు స్కందమాత అలంకారంలో దర్శనమిచ్చారు. నవదుర్గ రూపాల్లో ఐదో రూపమైన ఈదేవి చతుర్భుజాలను కలిగి ఉండి ఒక చేతిలో కుమారస్వామిని పట్టుకొని ఉండి,మిగిలిన చేతుల్లో పద్మాలను,అభయముద్రలను ధరించి ఉంటుంది.ఈమె ఒడిలో బాలుడి రూపంలో కుమారస్వామి కూర్చొని



ఉంటాడు. స్కంద దేవుని జనని కావటం వలన ఈ దుర్గా స్వరూపం స్కందమాత గా ప్రసిద్ధి చెందింది.ఈ దేవిని ఉపాసించడం వలన స్కందదేవుని కూడా ఉపాసన చేసిన ఫలితం లభిస్తుంది.ఈ దేవిని ఆరాధించడం వలన సకల కోరికలు నెరవేరటమే కాకుండా శాంతి,సౌఖ్యాలు లభిస్తాయని భక్తుల విశ్వాసం. ఉత్సవాల్లో భాగంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని శేషవాహనంపై అధిష్టింప చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఉత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం రోజువారి ఉత్సవ



క్రతువులో భాగంగా శ్రీ స్వామి అమ్మవార్లకు నిత్య పూజలు, హెూమాలు, అభిషేకాలు నిర్వహిం చారు. దసరా ఉత్సవాల్లో భాగంగా కుమారి పూజను కూడా సాంప్రదా యబద్ధంగా జరిపిం



చారు. దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మ వారు కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా హంస వాహనంపై ఆదిదంపతులు విహరి స్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో డి.పెద్ది రాజు, ఎఈఓలు హరిదాస్, మోహన్, ఫణీందర్ ప్రసాద్, శ్రీశైల ప్రభ ఎడిటర్ డా.అనిల్ కుమార్, ఉభ యదేవాలయాల ప్రధానార్చకులు తదితరులు పాల్గొన్నారు.



# బైకును ఢీకొన్న బొలేరో వాహనం

**ఇద్దరు వ్యక్తులు మృతి**

**దేవనకొండ, మేజర్ న్యూస్ :** కర్నూలు రహదారిలోని కప్పట్రాళ్ల ఈదులదేవరబండ మధ్యలో వెళ్తున్న బైకును ఎదురుగా వస్తున్న బొలేరొ వాహనం ఢీ కొట్టడంతో బైకుపై వెళ్తున్న ముల్లగేరి మాబుసాబ్ (65),ఇబ్రహీం (42)అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన గురువారం చేటుచేసుకుంది. వివరాల మేరకు గోనెగండ్ల గ్రామానికి చెందిన ముల్లగేరి మాబుసాబ్,ఇబ్రహీంలు తమ వ్యాపార నిమిత్తం పనులు ముగించుకొని తమ గ్రామం గోనెగండ్లకు ఎపి21 యల్ జి103 అనే ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా


ప్రమాదానికి గురైన బొలేరొ

కప్పట్రాళ్ల ఈదులదేవరబండ మధ్యలో ఎదురుగా అతి వేగంగా వస్తున్న ఎపి39 విఎ 0517 అనే బొలేరొ వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరు పొలాలల్లోకి ఎగిసి పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు


ప్రమాదానికి గురైన బైక్

తెలిసింది. బొలేరొ వాహనం కూడ అదుపుతప్పి పల్టీ కొట్టినప్పటికి అందులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి అపాయం కలగలేదు. విషయం తెలుకున్న దేవనకొండ పోలీసులు సంఘటనా స్థలికి


మృతి చెందిన మాబుసాబ్,ఇబ్రహీం

చేరుకుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతులను పోస్టుమార్టు నిమిత్తం పత్తికొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసును దర్యాప్తు చేపట్టారు.




## చికిత్స పొందుతూ కోలుకోలేక వ్యక్తి మృతి


మృతి చెందిన బాలకృష్ణ

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌ః** మండల పరిధిలోని ఎస్.పేరెముల గ్రామానికి చెందిన బొమ్మాజి బాలకృష్ణ(45) అనే వ్యక్తి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, కోలుకోలేక గురువారం మృతి చెందినట్లు సమాచారం. వివరాలలోకి వెళితే ఎస్.పెరేముల గ్రామానికి చెందిన బాలకృష్ణ బుధవారం కుటుంబ కలహాల కారణంగా మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడ చికిత్స అందించారు. కాని చికిత్స కోలుకోలేక మృతి చెందినట్లు సమాచారం.

## సకాలంలో వైద్యం అందించిన ఆర్.ఎం.పి



**మిడుతూరు ,మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల పరిధిలోని పీరు సాహెబ్ పేటలో నివాస ముంటున్న లింగస్వామి అనే రైతు కూలీ గురువారం పొలంలో పనులకు వెళ్లాడు. పొలంలో పనులు నిర్వహిస్తున్న సమయంలో హైబీపీ 240తో అస్వస్థత గురి అయి ప్రాణా ప్రయస్థితికి చేరుకోవడంతో అక్కడే పనులు చేస్తున్న సహా కూలీలు వెంటనే మాడుతూరులో ఆర్ఎంపీ వైద్యం అందిస్తున్న డాక్టర్ యం. భాషకు సమాచారాన్ని అందజేశారు. సమాచారం అందుకున్న ఆర్.ఎం.పి డాక్టర్ పొలంవద్దకు చేరుకొని కూలీకి సకాలంలో ప్రథమ చికిత్స అందించి ప్రాణాలు కపాడి 108 సిబ్బందిలో సమాచారం అందించి మెరుగైన వైద్య చికిత్సకోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాడని సహా కూలీలు తెలిపారు. సకాలంలో రైతుకూలికి వైద్యం అందించి ఓ నిండు ప్రాణాన్ని కాపాడడంతో అక్కడున్న పలువురు ఆర్ఎంపీ బాషాను ప్రశంసించారు.

## నంద్యాలలో యువకుడి దారుణ హత్య



**నంద్యాల క్రైం, మేజర్ న్యూస్ :** నంద్యాలలో గురువారం రాత్రి రోహిత్ అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. పట్టణంలోని ప్రియాంక నగర్‌లో అధ్యాపకుడు రమేష్ నివాసం ఉంటున్నారు. అతనికి ఒక కొడుకు ఒక కుమార్తె ఉన్నారు. ఇతని భార్య ఐదు నెలల క్రితం మరణించింది. కుమారుడు రోహిత్ అర్జిఎం కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. కుమార్తె చదువు పూర్తి కావడంతో ఉద్యోగం అన్వేషణలో బెంగళూరులో ఉంటున్నారు. గురువారం రాత్రి తండ్రి కుమారుడు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. అప్పటికే మద్యం సేవించిన అధ్యాపకుడు రమేష్ క్షణికావేశంలో రోహిత్‌ను కత్తితో పొడిచినట్లు తెలుస్తోంది. రోహిత్ ఇంట్లో నిర్జీవంగా పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భీరప్పస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో పెద్దపాడు గ్రామంలోని మోడల్ స్కూల్ పక్క నిర్మిస్తున్న శ్రీ భీరప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి రూ.10వేలు విరాళం అందజేశారు. గురువారం సుంకేసుల గ్రామానికి చెందిన మాజీ మండలాధ్యక్షుడు స్వర్గీయ కె.పి.రాముడు కుమారడు, కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కె.రంగస్వామి రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.సి.తిరుపాలు పాల్గొన్నారు.

## కార్పోరేట్ వైద్యం ప్రతి పేదవారికి అందించడమే సిఎం జగన్ లక్ష్యం

**వైకాపా మండల అధ్యక్షులు టి.రామచంద్రుడు**


కార్యక్రమంలో మాట్లాడుతున్న వైకాపా మండల అధ్యక్షులు టి.రామచంద్రుడు

**డోన్, మేజర్‌న్యూస్‌ః** రాష్ట్రంలోని ప్రజలందరికీ కార్పోరేట్ స్థాయి వైద్యం అందించడమే లక్ష్యంగా, పేదల ఆరోగ్యమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో పారిపాలన సాగిస్తున్నారని వైకాపా మండల అధ్యక్షులు టి.రామచంద్రుడు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని వెంకటనాయునిపల్లె గ్రామంలో సర్పంచ్ శీలం చంద్రశేఖర్‌నాయుడు, ఎంపిటిసి జానకిరాముడుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాకర్యక్రమానికి వైకాపా మండల అధ్యక్షులు టి.రామచంద్రుడు ముఖ్య అతిధిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడం కొరకు సిఎం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని ప్రజలందరికీ నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలునిర్వహించి, మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా డోన్ నియోజకవర్గం నేడు అభివృద్ధికి చిరునామాగా నిలుస్తుందంటే అది కేవలం మనం వేసిన ఒక్క ఓటేనని, ఆ ఓటుతో బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని ఎమ్మెల్యే గెలిపించుకొని, నేడు మంత్రి స్థానంలో ఆయనపై ప్రజలు ఉంచిన నమ్మకానికి నేడు అభివృద్ధి రూపంలో వేలకోట్ల రూపాలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కావున రాబోయే2024 ఎన్నికలలో అటు వైయస్.జగన్‌మోహన్‌రెడ్డిని రెండవసారి సిఎంగా, ఇటు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అనంతరం వైద్యులు ప్రజలకు చేస్తున్న వైద్యపరీక్షలను ఆయన, గ్రామ వైకాపా నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైకాపా నాయకులు పెద్దరాజు, రామకృష్ణ, రామ్‌కుమార్, మండల వైకాపా యూత్ నాయకుడు దొరపల్లె చిరంజీవి, డోన్ మండల వైకాపా సోషల్‌మీడియా కోకన్వీనర్ తోపిరెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశావర్కర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పాత బస్టాండ్‌లోని మున్సిపాలిటీ స్థలంలో ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేయాలని గురువారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుకు పట్టణ బిజెపి నాయకులువినతిపత్రాన్ని సమర్పించారు. ఎప్పటినుండో ఆ స్థలంలో పల్లెలకు సంబంధించిన ఆటోలు నిలబెట్టే వారని వారు మున్సిపల్ కమిషనర్ తోచెప్పడం జరిగింది. మున్సిపాలిటీ స్థలంలో ట్యాంకు నిర్మాణాలు చేపట్టాలని అధికారులు నిర్ణయించడం జరిగింది. దీంతోప్రస్తుతం అక్కడ ఆటోలను ఉంచడం లేదు. ఇదే సమయంగా భావించి కొందరు ఆ స్థలంలో అక్రమ కట్టడాలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు కమిషనర్‌కు వివరించారు. మీరు వెంటనే చర్యలు తీసుకొని అక్రమ కట్టడాలను ఆపాలని కమిషనర్ ను కోరారు. యధావిధిగా ఆటో స్టాండ్ ను అక్కడ ఏర్పాటు చేయాలని కమీషరుకు చెప్పడం జరిగింది. మీరిచ్చిన వినతి పత్రంలోని అంశాలను చైర్మన్ మరియు మున్సిపల్ కౌన్సిల్ దృష్టికి తీసుకు వెళ్తామని అలాగే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని కమిషనర్ వారికి హామీ ఇచ్చారు. బిజెపి పట్టణ అధ్యక్షులు శంకర్ రెడ్డి బిజెపి నాయకులు అంబటి మహేశ్వర్ రెడ్డి సింగం భరత్ రెడ్డి తదితరులు కమిషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## చంద్రబాబు కోసం ఉరుకుంద పాదయాత్ర

**శ్రీ ఉరుకుంద ఈరన్నస్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ప్రత్యేక పూజలు**


పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, తదితరులు

**ఆదోని, మేజర్ న్యూస్:** టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్షేమంగా జైలు నుంచి తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ.. ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున ఉరుకుంద పాదయాత్ర చేపట్టారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుంచి పాదయాత్రను ప్రారంభించి, దాదాపు 30 కిలో మీటర్లు పాదయాత్రగా బయలుదేరి కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామానికి చేరుకున్నారు. అదే విధంగా టిడిపి అధినేత బాబు కోసం మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు కూడా ఉరుకుందకు పాదయాత్రలో భాగంగా ఎరిగేరి గ్రామం వద్ద జాయిన్ అయ్యి పాదయాత్ర కొనసాగించారు. ఉరుకుంద గ్రామంలో కొలువై ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఉరుకుంద ఈరన్నస్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, తిక్కారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, శ్రీనివాస్ రెడ్డి తదితర తెదేపా శ్రేణులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన తెలుపుతూ టీడీపీ శ్రేణులు, నందమూరి అభిమానులు పలు రకాలుగా నిరసనలు చేస్తున్న సంగతి విధితమే. మరికొన్ని చోట్ల పూజలుసైతం జరుగుతున్నాయి. తాజాగా ఉరుకుందలో కూడా చంద్రబాబు ఆరోగ్యంగా క్షేమంగా ఉండాలని, ఆయన జైలు నుంచి త్వరగా బయటికి రావాలని ఆకాంక్షిస్తూ.. ఈ సందర్భంగా వారు స్వామి వారిని దర్శించుకున్నారు. దిక్కు మొక్కులేని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆకాంక్షించారు. ప్రజా బలం, దైవానుగ్రహంతో చంద్రబాబునాయుడు తప్పుడు కేసుల నుంచి బయటపడి వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తారన్న ధీమాను వ్యక్తం చేశారు. 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పని చేసిన 73 ఏళ్ల జాతీయ ప్రజానేతపై అక్రమ కేసులు పెట్టి, రిమాండ్‌కు తరలించడం అన్యాయమని మీనాక్షినాయుడు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి ఓటుతోనే బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తిక్కారెడ్డి స్పష్టం చేశారు. పూజా కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రామస్వామి, రంగస్వామి నాయుడు, బుద్ధారెడ్డి, మల్లికార్జున, వెంకటేష్ చౌదరి, ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాల నుంచితెదేపాశ్రేణులుపెద్దఎత్తున పాల్గొన్నారు.


పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే , తిక్కారెడ్డి, తెదేపా శ్రేణులు.

## శ్రీ గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారు


శ్రీ గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారు

**గడివేముల, మేజర్‌న్యూస్ :** దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా గురువారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారు శ్రీ గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు మహా మంగళ హారతి ఇచ్చారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీలలిత త్రిపురసుందరి దేవి అలంకరణలో అమ్మవారు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** దేవి శరన్నవరాత్రులలో భాగంగా గురువారం ప్యాపిలి పట్టణంలోని అమ్మవారిశాల నందు శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారు గురువారం శ్రీలలితత్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చినట్లు పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు రాజా మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని రోజుకొక అలంకరణలో భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


శ్రీలలితత్రిపుర సుందరిదేవి అలంకరణలో అమ్మవారు

## అహోబిలంలో వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలు


అహోబిలంలో దసరా నవరాత్రి ఉత్సవాల దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగాజరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఐదోరోజు అయిన గురువారం ఎగువ అహోబిలంలో ఉత్సవ మూర్తులైన శ్రీ జ్వాల నరసింహ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు వేదమంత్రాల నడుమ అర్చకులు పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టు వస్త్రాలు పూలమాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని దర్శిం చుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ దసరా నవరాత్రి ఉత్సవాలు జిపిఏ సంపత్, ఓ ఎస్‌డి శివప్రసాద్ ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. సాయంత్రం ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు.

## శ్రీమహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవీ కన్యకా పరమేశ్వరీ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**

దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారు శ్రీమహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కన్యకాపరమేశ్వరి ఆలయంలో భీమిశెట్టి కృష్ణమూర్తి , పువ్వాడి భాస్కర్‌ల ఆధ్వర్యంలో శరన్నవరాత్రి పూజలు నిర్వహిస్తున్నారు. అశ్వియుజ శుద్ధ పంచమి గురువారం ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు , గణపతిహోమం, పాశుపథహోమం, దుర్గా హోమం, శ్రీసూక్త హోమాలు జరిగాయి. రాత్రి అమ్మవారికి శ్రీమహాలక్ష్మి అలంకారం, అలంకార పూజలు, అలంకార దర్శనాలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ గావించారు.



## ధనలక్ష్మీ అలంకారంలో వాసవీమాత

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణంలోని కొండాపేటలోగల శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో వాసవీమాత దసర శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారంనాడు శ్రీ ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించి వారి మొక్కును తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం , ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మండల సభ్యులు గాధంశెట్టి వేనుగోపాల్, శ్రీరామ సుబ్రమణ్యం, సముద్రాల చక్రపాణి, గౌరవ సలహాదారుడు రవికుమారు, ఉపాధ్యక్షుడు నల్లగట్ల శివయ్య, గుండా శ్రీనివాసులు, బింగిమళ్ల హనుమాన్, జక్కుల నాగరాజు, ఆర్య వైశ్య మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.


అమ్మవారి సన్నిధిలో మహిళా మండలి సభ్యులు

## మహాలక్ష్మీగా దర్శనమిచ్చిన వాసవీమాత


మహాలక్ష్మి అలంకారంలో వాసవీమాత

**అవుకుమేజర్,న్యూస్‌:** శరన్నవరాత్రులలో భాగంగా ఐదవ రోజైన పంచమిరోజు శ్రీ వాసవీ మాత మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారిని ఆర్యవైశ్య సంఘం అద్యక్షుడు మేడం ఆం జనేయులు, యువజన సంఘం అద్యక్షుడు తాలేపల్లె నాగేంద్ర కుమార్, ఉపాధ్యక్షుడు సన్నితి శ్రీనివాసులు, పలువురు అవుకుకు చెందిన ఆర్యవై శ్య సంఘం ప్రముఖులు అమ్మవారిని సేవించారు. వేద పండితులు అమ్మవారికి ఉదయం నుండే అభిషేకాలు కుంకుమార్చన కార్యక్రమాల ను నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని వివిధ పుష్పాలతో సుంద రంగా మహాలక్ష్మిదేవిగా అలంకరించి భక్తులకు దర్శింపజేశారు. పూజల అనంతరం తీర్థప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో అవుకు గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులందరూ తమ కుటుంబాలతో హాజరై అమ్మవారిని సేవించారు.

---

– కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్ర ఉత్సవాలు

# జగములేలే..జగద్ధాత్రి నమోస్తుతే


శ్రీమహాలక్ష్మిదేవి అలంకరణలో శ్రీకాశీవిశాలాక్షి అమ్మవారు

**నంద్యాలకల్చరల్,మేజర్‌న్యూస్:**
జగములేలే జగద్ధాత్రి నమోస్తుతే అంటూ భక్తులు భక్తిశ్రద్ధలతో..దివ్యానుభూతి తోఆజగన్మాతను కొలుస్తూత మ భక్తిశ్రద్ధలను చాటుకుంటు న్నారు. మా కష్టాలను తొలగించు తల్లీ అని వేడుకుంటూ ప్రతిరోజూ నైవేద్యంతో అమ్మవారికి సమర్పించుకుంటూ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా.. మనోభీష్టాలను తీరుస్తూ పూజలందుకుంటూ వివిధ రూపాల్లో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయణం శరత్ రుతువు అశ్వీయుజ మాసం శుక్లపక్షం పంచమీ పురస్కరించుకుని పట్టణంలోని ఆలయాల్లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ నిర్వాహకులు అమ్మవారి ఆలయాలను అత్యంత సుందరంగా విద్యుత్ బల్బులతో అలంకరించారు. ఐదో రోజు గురువారం అమ్మవారువివిధ అవతారాలలో భక్తులకు దర్శనం ఇవ్వగా ఆయా అవతారానికి సంబంధించి ప్రత్యేక నైవేద్యాన్ని సమర్పించారు. వేద పండితుల ఆచార్యత్వంలో ప్రతిరోజూ అమ్మవారికి ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజాదికాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పట్టణంలోని శ్రీచంద్రశేఖర కాళికాంబదేవి ఆలయంలో శ్రీ లలితా త్రిపురసుందరీ అలంకరణలో దర్శనం ఇవ్వగా మూలవిరాట్ అమ్మవారిని నారికేళాలు..వివిధ పండ్లతో అత్యంత అద్భుతంగా పూలమాలలతో అలంకరించారు. శ్రీ బ్రహ్మనందీశ్వర స్వామి ఆలయంలో శ్రీ అన్నపూర్ణ మాత, శ్రీ కాత్యాయినీమాత అలంకరణలో అమ్మవార్లు దర్శనమిచ్చారు. బాలాజీ కల్యాణ మండపంలో శ్రీశృంఖలాదేవి అమ్మవారు శ్రీ మహాచండీ అలంకరణలో దర్శనం ఇవ్వగా ఆలయంలో అత్యంత శక్తివంతమైన చండీహోమంను 28 జంటలతో నిర్వహించారు. ప్రజలు సంపూర్ణ ఐశ్వర్యం, ఆరోగ్యం, సుఖశాంతులతో ఆనందమయ జీవితం పొందుటకు సంకల్పిస్తూ చేయగా, ఆలయ శాశ్వత అధ్యక్షులు కశెట్టి కృష్ణమూర్తి, కశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిఖిలేశ్‌శర్మ ఆచార్యత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు చేశారు. సంజీవనగర్ కోదండ రామాలయంలో శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో పండితులు శ్రీకాంత్ ఆచార్యత్వంలో శ్రీకాశివిశాలాక్షి అమ్మవారు శ్రీ మహాలక్ష్మిగా దర్శనం ఇవ్వగా, రోజాకుంటలో వెలసిన శ్రీగణపతి నాగలింగేశ్వర వెంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు శ్రీ లలితాదేవీ అలంకరణలో దర్శనమివ్వగా, నందమూరినగర్ కోదండ రామాలయంలో అమ్మవారు శ్రీ మహాచండీ అలంకరణలో దర్శనమివ్వగా, ఉప్పరిపేటలో భక్తులు ఏర్పాటు చేసిన ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. తెలుగుపేటలో వెలసిన శ్రీమద్దులేటి లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శ్రీలక్ష్మీదేవి అమ్మవారు శ్రీ కాత్యాయినీ అలంకరణలో దర్శనమిచ్చారు. ప్రపంచంలో రెండో ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీజగజ్జననీ ఆలయంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తూ పూజలందుకుంటున్నారు. భక్తులు వేలాదిగా తరలివస్తూ కుంకుమార్చనలు చేశారు. పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో వెలసిన శ్రీనిమిషాంబ దేవాలయంలో అమ్మవారికి శ్రీఆర్యక్షత్రియ చిత్తారి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ చేశారు. గిరినాథ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆయా రూపాల్లో ఉన్న జగదాంబకు అర్చకులు ఇష్టమైన నైవేద్యం సమర్పించగా, సంజీవనగర్ కోదండ రామాలయంలో శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి, శ్రీకాశీ విశాలాక్షి అమ్మవార్లకు దాతలు ప్రత్యేక వస్త్రాలను తీసుకుని వచ్చారు. ఆలయాల్లో భక్తులకు తీర్థప్రసాదాలను ఏర్పాటు చేశారు.


కోదండరామాలయంలో శ్రీమహాచండీ అలంకరణలో అమ్మవారు


శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి అలంకరణలో శ్రీకాళికాంబ అమ్మవారు


శ్రీ మహాచండి అలంకరణలో శ్రీశృంఖలాదేవి అమ్మవారు


శ్రీ కాత్యాయినీ అలంకరణలో శ్రీలక్ష్మీదేవి అమ్మవారు


పండ్లు నారికేళాలతో దర్శనం ఇస్తున్న శ్రీకాళికాంబ మాత మూలవిరాట్


శ్రీరమాసమేత సత్యనారాయణ స్వామి ఆలయంలో అన్నపూర్ణ మాతగా దర్శనం

# 5వ రోజుకు చేరిన శరన్నవరాత్రి ఉత్సవాలు


చిన్న అమ్మవారిశాలలో లలితాదేవి అలంకరణ


మహాచండీ అలంకరణలో అమ్మవారు


మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారు


పూజలు నిర్వహిస్తున్న టీజీ భరత్


కుంకుమార్చన నిర్వహిస్తున్న భక్తులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నగరంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు 5వరోజుకు చేరుకున్నాయి. గురువారం చిన్న అమ్మవారిశాల, పెద్ద అమ్మవారిశాల, నిమిషాంబ దేవాలయం, కాళిక మాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేవారు. పెద్ద అమ్మవారిశాలలో లలితా దేవి అలంకరణ, చిన్న అమ్మవారిశాలలో మహాచండీ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహాలక్ష్మిదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. రూ.రెండుకోట్లతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అలంకరణలో ఉన్న అమ్మవారిని చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ఆలయాల్లో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.

# స్కందమాతగా దర్శనమిచ్చిన అమ్మవారు

- లలితా అమ్మవారికి సహస్ర దీపాలంకరణ
- నంది వాహనం పై అమ్మవారి గ్రామోత్సవం
- పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా


స్కందమాతకు వాహన సేవ నిర్వహిస్తున్న దృశ్యం




లలితా మాతకు సహస్ర దీపాలంకరణ దృశ్యం, స్కంధమాతకు గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ కామేశ్వరీ అమ్మవారు స్కంధమాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన గురువారం మూలవిరాట్‌లైన శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు వేదపండితులు వేదమంత్రాలతో విశేష ద్రవ్య అభిషేకార్చన పూజలు నిర్వహించారు. ప్రత్యేక యాగశాలలో ఉత్సవాల్లో భాగంగా కలశ పూజలు, రుద్ర, చండీ హోమాలను నిర్వహించారు. అనంతరం కూష్మాండ బలి ఇచ్చి పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

**నంది వాహనం పై అమ్మవారి గ్రామోత్సవం :** మహానంది పుణ్యక్షేత్రంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం సాయంకాలం నంది వాహనం పై అమ్మవారు విహరించారు. ముందుగా అమ్మవారిని లలితా మాతగా కొలువుదీర్చి సహస్ర దీపాలంకరణ సేవను నేటి ఉభయ దాతలతో పాటు ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డిలచే నిర్వహించారు. అనంతరం నంది వాహనం పై అమ్మవారిని స్కంధమాతగా కొలువుదీర్చారు. శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డితో పాటు ఆలయ అధికారులు ఉభయ దాతలచే వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మలతో పాటు ఉభయ దాతలచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కూష్మాండ నారికేళ బలి ఇచ్చి, ప్రత్యేక హారతులు ఇచ్చి అమ్మవారి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. ఆలయ మాఢవీధుల్లో అంగరంగ వైభవంగా భక్తుల జయజయధ్వానాల మధ్య ఉత్సవం వైభవంగా సాగింది.

# జగనన్న ఆరోగ్య సురక్ష..ప్రజల ఆరోగ్యానికి రక్ష

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల ఆరోగ్యానికి రక్ష అని జడ్పిటిసి బోరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. ప్యాపిలి గ్రామ సచివాలయం-3 పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, ప్యాపిలి మండల వైకాపా అధ్యక్షులు బోరా మల్లికార్జునరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏఒక్కరు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతోనే నేడు సిఎం వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ఏర్పాటు చేసి, పేదల అనారోగ్య సమస్యలను తెలుసుకొని వారికి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. కావున రాబోయే ఎన్నికలలో వైయస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకొని రాష్ట్రాభివృద్ధికి అండగా నిలుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి గ్రామ పంచాయితీ ఈఓ శివకుమార్‌గౌడ్, వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రజలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.




స్కందమాత అలంకారంలో

## కొలువుదీరిన చౌడేశ్వరీమాత

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** నందవరంలో వెలిసిన సాక్షిమాత శ్రీ చౌడేశ్వరీదేవి దసర శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారంనాడు స్కంద మాత అలంకారంలో కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ఆమెను భక్తిశ్రద్ధలతో పూజించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌక ర్యం కలగకుండా ఈ.వొ రామానుజన్ అన్ని మౌళిక వసతులను కల్పించడం జరిగింది.


కొలువుదీరిన శ్రీచౌడేశ్వరీమాత

## గ్రంథాలయానికి పుస్తకాల వితరణ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** వ్యక్తిత్వ వికాస పుస్తకాలు మరియు పోటీ పరీక్షలకు ఉపకరించే పుస్తకాలను నంద్యాల గ్రంథాలయానికి గురువారం అందజేసినట్లు సైకాలజిస్ట్ తుమ్మల పుల్లయ్య పేర్కొన్నారు.. ఈ సందర్భంగా "పింగళి సూరన శాఖా గ్రంథాలయ ఇంచార్జ్ శ్రీధర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో దినపత్రికలతో పాటు విజ్ఞాన వినోదాన్ని అందించే పలు పత్రికలు, పుస్తకాలు ఉన్నాయని వాటిని పాఠకులకు ఉపయోగించుకోవాలని కోరారు. దాతలు గ్రంథాలయానికి పుస్తకాలు అందజేయడం హర్షనీయమని అన్నారు... కార్యక్రమంలో భాషా పండితులు అన్నెం శ్రీనివాసరెడ్డి,కన్నయ్య, కొప్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయ అధికారిని కలిసిన జిల్లా కిసాన్ మోర్చా నాయకులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు ను జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తాడి రామక్రిష్ణారెడి భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్ల గంగాధర్, కిసాన్ మోర్చా జిల్లా ఇంచార్జ్ మరియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తూము శివారెడ్డి మండల నాయకులు గురుబ్రహ్మంలు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.



## జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం .. ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

★ హంద్రీ నదిపై వంతెన నిర్మాణానికి నిధులు ఇవ్వండి..ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి


ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్ , మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైసీపీ పాలన అధికారంలోకి వచ్చాక సీఎం జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు వేశారని, ఇందులో భాగంగానే రెండు రాష్ట్రాల వారధి నాగలదిన్నె వంతెన పూర్తి చేసి రాకపోకలకు కొనసాగించేందుకు నిధులు అందించారని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎమ్మిగనూరులో జరిగిన జగనన్న చోదోడు కార్యక్రమంలో భాగంగా సీఎం సభలో ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరుకు వంద పడకల వైద్యశాలతో పాటు ఆదోని-ఎమ్మిగనూరు మార్గమధ్యంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు.అభివృద్ధి పథంలో నడిపిస్తూ సంక్షే మ సారధిగా చేనేత నేస్తం, చేయూత, జగనన్న తోడు, ఆసరా, విద్యా దీవెన వంటి పథకాలతో పేదప్రజల ఆర్థిక అభివృద్ధికి నాంది పలికారన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గోనెగండ్ల ప్రజలు పత్తికొండకు చేరుకోవాలంటే హంద్రీనదిపై 40 కోట్లతో వంతెన నిర్మాణం చేపట్టేందుకు నిధులు ఇవ్వాలన్నారు. ఇందుకు సీఎం జగన్ సానుకూలంగా స్పందించారు. 2024 ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలని ఆయన పిలపునిచ్చారు.

## ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి


వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు,అధికారులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పేదలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్ధేశ్యంతో ఆరో గ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహిస్తోందని,అందరుతప్పక ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని సర్పంచ్లు గోవిందయ్య,శంకరమ్మలు నీటి సంఘం అధ్యక్షులు శేషు రమేష్ తెలిపారు. గురువారం మండలంలోని ముత్యాలపాడు 2 వ సచివాలయం ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.సచివాలయ పరధిలోని తోడేండ్లపల్లె,చక్రవర్తులపల్లె,ఎంతాండా గ్రామాల ప్రజలకు స్త్రీవ్యాధి నిపుణురాలు రాధికజ్యోతి, చిన్న పిల్లల వైద్యులు రెడ్డి కిషోర్,కంటి వైద్య సహాయకురాలు సౌజన్య,స్థానిక వైద్యాధికారులు అంజలి,శివమోహన్‌లు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేసార.ఎంపీడీవో మహబూబ్ దౌలా,హెల్త్ ఎడ్యు కేటర్ రత్నాలు, ఎంపిహెచ్ఓ వెంకటేశ్వర్లు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ,పంచాయతికార్యదర్శి దాసు ,వైసీపీ నాయకులు, వైద్య, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం | 20 అక్టోబర్ 2023

## సామాన్యుడి చెంతకే జగనన్న ఆరోగ్య సురక్ష

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** సామాన్యుడి చెంతకే జగనన్న ఆరోగ్య సురక్ష వస్తుందని, వచ్చిందని కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొమరోలు, వెంకటాపురం, పాలకొల్లు, చింతలపల్లి గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్‌యార్డు చైర్మన్‌ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీడీవో శివనాగప్రసాద్, సచివాలయాల మండల కన్వీనర్ లోటరీబాష మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సీఎం వైఎస్.జగన్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.


మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## రాష్ట్రస్థాయి ఖో-ఖోపోటీలకు హరిక్రిష్ణ ఎంపిక



**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వతరగతి చదువుతున్న హరిక్రిష్ణ రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు చందునాయక్ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన హరిక్రిష్ణ చిత్తూరు జిల్లా యాదమర్రి గ్రామంలో జరిగే పోటీల్లో పాల్గొననున్నాడు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

### కేఈ శ్యామ్‌బాబు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కేఈ శ్యామ్‌బాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని నల్లగుండ్ల గ్రామంలో నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకుడు కాపినేని రవి ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు శ్యామ్‌బాబుకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు తనపై పెట్టిన అక్రమ కేసుల నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుపాల్‌నాయుడు, ప్రతాప్‌యాదవ్, మోహన్‌యాదవ్, కేసీ రమేష్‌యాదవ్, దేవదానం, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న కేఈ శ్యామ్‌బాబు

## వైభవంగా మాళమల్లేశ్వరస్వామికి కంకణధారణ

### ★ ప్రారంభం అయిన దేవరగట్టు ఉత్సవాలు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం పరిధిలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల పరిధిలోని దట్టమైన అరణ్య ప్రాంతంలో కొండ గుహలో వెలసిన మాళమల్లేశ్వరస్వామి వార్లకు గురువారం కంకణధారణ కార్యాక్రమం వైభవంగా నిర్వహించారు.నెరణికి గ్రామంలో ఉన్న స్వామి వార్ల విగ్రహా మూర్తులకు ప్రత్యేకంగా పూజలు చేసి బీరప్ప డోళ్ళు,పల్లకితో గ్రామ భక్తులు విగ్రహాలను దేవరగట్టుకు పంపించారు.విగ్రహాలను భక్తులు దేవరగట్టుకు కాలినడకన ద్వారా మోసుకుని వ చ్చారు. దేవాలయంలో నెరణికి పురోహితులు శాస్త్రోక్తకంగా వేద మంత్రాలను చదవి కంకరధారణ కార్యాక్రమం నిర్వహించారు.దింతో దేవరగట్టు విజయదశమి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి.ఈ నెల 24వ తేది విజయదశమి రోజున రాత్రి ప్రధాన ఘటం బన్ని ఉత్సవాలు జరగనున్నాయి.కంకణధారణ కార్యాక్రమంలో గ్రామాల భక్తులు,పోలీసులు పాల్గొన్నారు.


స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలు

## బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా వడ్డె శ్రీనివాస్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కర్నూలు పార్లమెంటుకు చెందిన వడ్డె శ్రీనివాసులును నియమిస్తూ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.గోపిశ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 30మంది రాష్ట్రకార్యవర్గ సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కర్నూలు జిల్లా చెందిన వడ్డె శ్రీనివాసులుకు స్థానం లభించింది. ఓబీసీల సమస్యలను పరిష్కరించేందుకు వారి, హక్కుల కోసం పోరాటానికి తన వంతు కృషి చేస్తానని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.



## బాబుతో నేను కార్యక్రమంలో కాతా రమేష్‌రెడ్డి

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వీపనగండ్ల గ్రామంలో బాబుతో నేను అంటూ గొంతెత్తి చాటాలని సైకో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం వీపనగండ్ల గ్రామంలో బాబుతో నేను కార్యక్రమంలో వీపనగండ్ల టీడీపీ నాయకులు మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కరపత్రాన్ని ఇంటింటికి తిరుగుతూ అందజేశారు. అనంతరం కాతా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల పెంపు, నిరుద్యోగం, అన్నదాతల కష్టాలు, బడుగు బలహీన వర్గాలపై దాడులు, రైతులకు నిరంతర విద్యుత్ అందించలేకపోవడం, పన్నులతో బాదుడుపై ప్రభుత్వం సమాధానం చెప్పలేక ఎన్నికలు సమీపిస్తుండటంతో చంద్రబాబును అరెస్టు చేసి జైలులో పెట్టారని అన్నారు. దేశం గర్వించే నేతపై కక్ష సాధింపు ఖండించాలని యువతకు పిలుపునిచ్చారు. యువతకు భవిష్యత్తు అనే గ్యారెంటీని టీడీపీ ఇస్తుందన్నారు. వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన జగన్ వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు. టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చి రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకుందామని పిలుపునిచ్చారు. జగన్ అరాచక పాలన సాగిస్తూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులను చంద్రబాబుపై బనాయించారని అన్నారు. చంద్రబాబు నీతి పరుడుగా బయటికి వస్తారని మనోహర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి, తిరుపాలు, శంకర్, మాలిక్‌బాషా, వెంకటేశ్వర్లు, కమాల్, రసూల్, నాగశేషులు, రజాక్, తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను అందజేస్తున్న టీడీపీ నాయకులు

## నరేంద్రమోడీ మాయమాటలకు మోసపోయి కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్న ప్రజలు

### - కాంగ్రెస్ ఇంచార్జీ నీలకంతప్ప


ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** నరేంద్ర మోడీ మాయమాటలకు యువత మోసపోయిందని, కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని కాంగ్రెస్ ఇంచార్జీ నీలకంతప్ప పేర్కొన్నారు. గురువారం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సంవత్సరం పూర్తి కావడంతో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ భవన్ నుండి భీమాస్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ జోడో యాత్ర దేశంలోని ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్న యాత్రగా మిగిలిపోయింది. దేశంలో బిజెపి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు భద్రత కరువైందన్నారు. రాబోవు ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందన్నారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి ప్రధానమంత్రిగా రాహుల్‌గాంధీ చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణకార్యనిర్వాహణ అధ్యక్షుడు దిలీప్ దోశా, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి మారుతిరావు, కాంగ్రెస్ కార్యదర్శి సాయినాథ్, యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్, యువ నాయకులు శ్రీనిత్, సుంకన్న, ఇర్ఫాన్, వెంకటేష్, మద్దిలేటి, నిస్సార్ అహ్మద్, మాణిక్యరాజు, చిదానంద, తదితరులు పాల్గొన్నారు.

## అవుకు రిజర్వాయర్ పర్యాటక శాఖ రెస్టారెంట్ లీజుకు వేలం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా అవుకు మండలం చెర్లోపల్లి గ్రామం వద్ద ఉన్న అవుకు రిజర్వాయర్ వద్ద గల పర్యాటక శాఖ వారి యాత్రిక వసతి గృహం, రెస్టారెంట్‌ను నడుపుకొనుటకు ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థలకు లీజుకు ఇచ్చుటకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ సాంస్కృతిక శఖాఖ అధికారి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్మాణం ప్రస్తుతం ఉన్నది ఉన్నట్లుగా లీజుదారునికి అప్పగించడం జరుగుతుంది లీజుకు తీసుకున్న వారు ఈ నిర్మాణంను అభివృద్ధిపరిచి పర్యాటకులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేసి నిర్వహించుకోవాల్సి ఉంటుందన్నారు. అవుకు రిజర్వాయర్‌లో బోటులను నడుపుకొనుటకు ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థలకు లీజుకు ఇచ్చుటకు బహిరంగ వేలం వేయబడును. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు ధరావత్తు రూ.10వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. దక్కించుకున్న వారు సెక్యూరిటీ డిపాజిట్‌లో రూ.50వేలు, ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ.50వేలు వెంటనే చెల్లించాలన్నారు. వేలం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా పర్యాటక శాఖ కార్యాలయంలో ఈనెల 31వ తేదీ ఉదయం 11.30గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సిపిఐ

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** వర్షాలు లేక, పెట్టిన పెట్టుబడులకు పంటల దిగుబడి రాక, అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, జగదీష్, నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పంటలు సాగుచేసుకున్న రైతుల పొలాలను గురువారం సిపిఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రైతులు పరిస్థితి అయోమయ పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, రాష్ట్రంలో కరువు స్థాయిలో ఏర్పడినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎలాంటి చలనం లేకపోవడం దారుణమని వారు మండిపడ్డారు. డోన్ నియోజకవర్గంలో 106 చెరువులకు నీటితో నింపుతామన్న మాట ఓపెనింగ్ ప్రచారానికే పరిమితం కావడం దారుణమన్నారు. కావున క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు ఉద్యుతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, మోటా రాముడు, ఏఐవైఎఫ్ నాయకులు కారుమంచి, ఏఐఎస్ఎఫ్ నాయకులు సూర్యప్రతాప్, సురేష్, వెంకటేష్, పులిశేఖర్, రంగస్వామియాదవ్, శివకేశవులు, మనోజ్, శిశధర్‌రెడ్డి, బంగారప్ప, ఈశ్వర్, వంశీ, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేశారు. ప్రత్యేక క్యూలైన్‌ను శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రారంభించారు. యుఎస్ఏకు చెందిన చెరుకుమిల్లి శ్రీరామ్ శర్మ, లావణ్య దంపతులు రూ.1.25 లక్షలతో ప్రత్యేక క్యూలైన్‌లను అందించారు. ఆ క్యూలైన్‌లను ఎమ్మెల్యే శిల్పా ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఎమ్మెల్యే అన్నారు. వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశ ర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అలాగే నంద్యాలకు చెందిన మహానంది మల్లమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు రమేష్‌బాబు, బ్రహ్మయ్య, నాగనందిలు రూ.1.30 లక్షలు విలువ చేసే జిరాక్స్ మిషన్‌ను అందించారు. ప్రత్యేక పూజలు చేసి దేవస్థానం కార్యాలయానికి తరలించారు. కార్యాలయంలోని కార్యకలాపాలకు ఈ మిషన్‌ను ఉపయోగించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు.


మహానంది క్షేత్రంలో క్యూలైన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# వైయస్సార్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెలే శిల్పా రవిరెడ్డి అన్నారు. మండలంలోని చాబోలు గ్రామంలో 159వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఎమ్మెల్యే శిల్పా రవి పాల్గొని గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను లబ్ధిదారులకు అందజేసి సంక్షేమ ఫలాలపై ఆరాతీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం అన్నారు. సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలు ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశామన్నారు. తెలుగుదేశం నాయకులు ప్రజలను మోసపు మాటలతో మాయ చేశారని వైయస్సార్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా మరిన్ని సంక్షేమ పథకాలు ఏర్పాటు



మహిళలకు సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా సీఎం పరిపాలన సాగిస్తున్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైయస్ ప్రభుత్వానికి పట్టం కడతారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ సుగుణశ్రీ, సర్పంచ్ మౌనిక, ఎంపీటీసీ చెన్నయ్య, ఉప సర్పంచ్ హుశేన్, రాజగోపాల్‌రెడ్డి, బాలహుశేని, వేణుగోపాల్‌రెడ్డి, మహేశ్, శివ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వరిదేవిగా అమ్మవారు



కల్లూరు వాసవి టెంపుల్ అమ్మవారు రాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఐదవ రోజు గురువారం అమ్మవారు శ్రీ రాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి పుష్పాలంకారం, సహస్రమార్చన, మంగళ హారతి ఇచ్చారు. శ్రీ రాజేశ్వరి దేవిగా అమ్మవారు భక్తాదులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వాసవి మాత టెంపుల్ ప్రెసిడెంట్ సి. రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ జి.రాముమలింగేశ్వర్, సెక్రెటరీ ఈ. సత్యనారాయణమూర్తి, ట్రెజరీ ఈ.రంగనాయకులు, మెంబర్స్ రామకృష్ణ, రవీంద్రుడు, అభిమన్య కుమార్, రామ్ మనోహర్, కిషోర్, నవీన్ కుమార్, సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.

## ఈకేవైసికి ముగిసిన గడువు

### వ్యవసాయ అధికారి అక్బర్‌బాష

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ :** రైతులకు ప్రభుత్వం నుండి వర్తించే పంటనష్టపరిహారం, రైతుభరోసా, ఉచిత పంటల భీమా వంటి పథకాలకు అర్హత ఉండాలంటే తప్పనిసరిగా ప్రతి రైతు పంట నమోదు ఈకేవైసి నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, అయితే ఈనెల 19వ తేది గురువారం నాటికి ఈకేవైసి నమోదుకు గడువు ముగిసిందని మండల వ్యవసాయశాఖ అధికారి ఆర్.అక్బర్ భాష గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 94శాతం మండలంలోని రైతులు ఈకేవైసి నమోదు చేసుకున్నారని, ఈకేవైసి నమోదు చేసుకున్న రైతులు మాత్రమే ప్రభుత్వ పథకాలకు అర్హులన్నారు.



జల వనరుల శాఖ కార్యాలయంలో

## దసరా మహోత్సవాల ప్రత్యేక పూజలు

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** జల వనరుల శాఖ శ్రీశైలం ప్రాజెక్టు కార్యాలయం నందు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా దసరా మహోత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన గదిలో ఈ పూజా కార్యక్రమాలను ఉద్యోగులందరూ శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. ఎస్ఈ శ్రీరామ చంద్రమూర్తి, సిఅండ్బి ఈఈ జి.శ్రీనివాసులు, డిఎండి ఈఈ మనోహర్ రాజు, డిప్యూటీ ఎస్ఈ గంగాధర్ రెడ్డి, సూపర్డెంటెంట్ వైవి.మల్లికార్జున, సీనియర్ అసిస్టెంట్స్ డి.నాగేశ్వర నాయక్, నాగశేషు, మనోహర్, జయప్రకాష్, విశ్రాంత ఉద్యోగి భాస్కరరావు, ఉద్యోగులు రామచంద్రారెడ్డి, నీలకంఠప్ప, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### వడ్డెరులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని

## ఆర్థికమంత్రికి వినతిపత్రం

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** వడ్డేరులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి గురువారం బేతంచెర్ల వడ్డెర సంఘం నాయ కులు శ్రీ శైల



దేవస్థానం అఖిల భారత వడ్డెర వడియారాజుల నిత్యాన్న దాన సత్రం కమిటీ సభ్యుడు మక్కల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందచేశారు. వెనుక బడిన వడ్డెర కులమును (బి.సి-ఎ) నుండి ఎస్టి జాబితా లో చేర్చుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి తెలియచేయాలని కోరారు. రాష్టంలో వడ్డెర జనాభా సుమారు 30 లక్షలు కలరని, పూర్తిగా వెనుకబడిన మాకు విద్య, ఉపాధి,ఉద్యోగ, సామాజిక, ఆర్ధిక రంగాలలో పూర్తిగా వెనుకబడివున్నామని ఎస్టి రిజర్వేషన్ కల్పిస్తే మాకులం ఈ సమాజంలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇల్లు లేని వడ్డెర్లకు ఇల్లు కట్టివ్వాలని, వడ్డెర కార్పొరేషన్ ద్వారా ఎటువంటి పూచ్చికత్తు లేకుండా లోన్ సౌఖర్యం కల్పించాలని, చదువుకుంటున్న వడ్డెర విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి ఫీజులు లేకుండా విద్యను ప్రభుత్వం కల్పించాలని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సీనియర్ నాయకులు చల్ల రామ పుల్లయ్య, మండల అధ్యక్షులు దేరంగుల సుబ్బరాయుడు, వడ్డెర సంఘం డివిజన్ నాయకులు చల్ల శివ,పెద్ది రాజు, లాలెప్ప, మద్దయ్య, రంగడు పాల్గొన్నారు.

## బి.దామోదర్‌నాయుడు ఎన్నిక పట్ల హర్షం

### మండల బీజేపి నాయకులు



బికె.దామోదర్‌నాయుడును అభినందిస్తున్న బైరెడ్డి శబరి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చంద్రపల్లె గ్రామానికి చెందిన కెబి.దామోదర్‌నాయుడు భారతీయ జనతాపార్టీ ప్యాపిలి మండలం అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నిక సందర్భంగా మండల బీజేపి నాయకులు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బికె.దామోదర్‌నాయుడు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో బీజేపి అభివృద్ధికి తాను చేసిన కృషిని గుర్తించి తనను రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. తన ఎంపికకు సహకరించిన నంద్యాల జిల్లా బీజేపి అధ్యక్షురాలు బైరెడ్డి శబరి గారికి, జిల్లా బీజేపి నాయకులకు, మండల బీజేపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### రానున్నది కురుక్షేత్ర యుద్ధం..

# తోడేళ్లను తరిమేద్దాం..!

**ఎమ్మిగనూరుప్రతినిధి, మేజర్‌న్యూస్**

మన ముందరనే 2024 ఎన్నికల మహాసంగ్రామం కురుక్షేత్ర యుద్ధం రానుంది.. ఈ యుద్ధంలో కౌరవులందరూ జతకట్టుకుని పేదల ప్రభుత్వ పాలన అయిన మీ బిడ్డ జగనన్నపై దండయాత్ర చేయనున్నారు.. ఈ యుద్ధంలో దోపిడి దారులు, స్కాంల వీరులు అయిన అవినీతి తోడేళ్లను తరిమెయ్యాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలో వీవర్స్ కాలనీ మైదానంలో జగనన్న చేదోడు పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ బిడ్డ ప్రభుత్వం 51 నెలల పాలనలో బిసి, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ ఆర్థికంగా ఎదగాలనే అనేక సంక్షేమ పథకాలు పాదదర్శకంగా అందించడం జరుగుతూ వస్తుందన్నారు.. గతంలో చంద్రబాబు పాలన లా జన్మభూమి కమిటీలతో దోచుకుతినే పాలన మీ బిడ్డ జగన్ అందించలేదని ఇక్కడ బటన్ నొక్కితే నేరుగా మీ ఖాతాల్లో సంక్షేమ ఫలాలు అందించే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. చంద్రబాబు పాలనను తన సొంత నియోజకవర్గం కుప్పం ప్రజలకే నచ్చడం లేదని దుయ్యబట్టారు. తాను ముఖ్యమంత్రిగా కుప్పం ప్రజలకు ఒక్క ఇళ్లు నిర్మించి ఇచ్చిన పాపాన పోలేదని నేడు మీ జగనన్న 20 వేల ఇంటి పట్టాలు అందించడమే కాక 8 వేల ఇళ్లను నిర్మించి ఇవ్వడం జరిగిందని కావున కుప్పం ప్రజలు చంద్రబాబును నమ్మె స్థితిలో లేరంటూ ధ్వజమెత్తారు. చంద్రబాబు అండ్ కో అంతా దోపిడి, స్కాంలతో రాష్టాన్ని భుజించడమే పనిగా పెట్టుకున్నారని అందులో బాగంగానే అమరావతి భూ కుంభకోణం, ఇన్నర్ రింగ్‌రోడ్డు స్కాం , స్కిల్ డెవలఫ్‌మెంట్ స్కాం లతో రాష్ట్ర ప్రజలను, రాజదాని పేరిట అమరావతి దోచేశారన్నారు. 2014 ఎన్నికల ముందు రైతులకు, పొదుపు మహిళలల బంగారం తాకట్టు నుండి రావాలంటే బాబు రావాలన్నారు. బాబు వచ్చాక రుణాల మాఫీ ఎక్కడ చేశారు అన్నది బాబు కంపెనీలకే తెలవాలన్నారు. రుణమాఫీ చెయ్యకపోగా సున్నా వడ్డీ పథకాలు రద్దు చేసి రైతులను, డ్వాక్రా అక్క చెల్లెమ్మలను నిలువునా ముంచేవారన్నారు. నాడు యువకు లను ఉద్యోగాలు ఇవ్వకుండానే ముంచేసిన బాబు నిరుద్యోగ బృతి అందిస్తానని మోసం చేసింది గుర్తుందా అన్నారు. మీ జగనన్న పాలనలో 4 లక్షల ఉద్యోగాలు అందించిన ఘనతను చాటుకు న్నాం అని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ముసలి కనీళ్లతో మీ ముందుకు వచ్చి ఓట్లు అడుక్కనే బాబు, దత్త పుత్రుడు, ఎల్లో మీడియాకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.



**★ సంక్షేమం, అభివృద్ధి నా రెండు కళ్లు**

52 నెలల మీ బిడ్డ పాలనలో 99 శాతం ఇచ్చిన హామీలు అమలు పరుస్తు సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్లులా చూస్తు ముందుకు పోవడం జరిగిందన్నారు. జగనన్న చేదోడు నాలుగో విడత పంపిణీ కార్యక్రమంలో బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కొరకు 2.38 లక్షల కోట్లు అక్కచెల్లమ్మల ఖాతాలో నేరుగా వేసిన ఘనతను మీ బిడ్డ ప్రభుత్వం చాటుకుందన్నారు. జగనన్న చేదోడు నాలుడు విడతల కింద 3లక్షల 25 వేల మందికి ఏడాదికి రూ.10 వేల చొప్పున నాలుగేళ్లుగా 40 వేల రూపాయలు అందించామన్నారు. అక్కచెల్లమ్మలకు ఆసరా కింద దాదాపు 79 వేల మందికి 19.178 కోట్లు ఇప్పటికి ఇవ్వడం జరిగిందని వచ్చే జనవరి నెలలో మరో 6.500 కోట్లతో పాటు సున్నా వడ్డీ కింద 4.960 కోట్లు అందిస్తున్నామన్నారు. కాపు నేస్తం, ఈబిసీ నేస్తం 3.58 లక్షల మందికి రూ.2,028 కోట్లను జమ చేయడం జరిగిందన్నారు. ఈబిసీ నేస్తంలో 4.40లక్షల మందికి రూ. 1250 కోట్లు ఇచ్చామన్నారు. మత్స్య కారులకు 43,390 మందికిగాను రూ.538 కోట్లు, నేతన్న నేస్తం కింద 82 వేల మందికి రూ.9082 కోట్లు, వాహన మిత్ర 23090 మందిగాను రూ.1302 కోట్లు, స్వయం ఉపాధి పొందే చిరువ్యాపారులకు జగన్న తోడుగా 15 లక్షల 87 వేల మందికిగాను రూ. 2956 కోట్లు వడ్డీలేని రుణాలు అందించిన ఘనత చాటుకున్నామన్నారు. అభివృద్ధి పథంలో కూడా ఎక్కడ వెనకడుగు వేయలేదన్నారు. యువతకు ఉద్యోగాల లక్ష్యంగా వివిధ కంపెనీలను తీసుకొచ్చిన ఘనతను జగనన్న చాటుకున్నారన్నారు.

**★ విద్యా, వైద్యంకు పెద్దపీట**

నాటి చంద్రబాబు పాలన మాదిరిగా నారాయణ, చైతన్య విద్యా సంస్థలా ఆంగ్ల విద్యను విద్యార్ధిలకు అందించలేదని, ప్రతి పేద విద్యార్థి ఆంగ్ల విద్యా అభ్యసించేలా ప్రభుత్వ బడులను రూపురేకలను మార్చి, బై జ్యూస్ లాంటి సంస్థలతో బాగస్వాములై మెరుగైన విద్యను అందించామన్నారు. వైద్యం పట్ల ఎక్కడ నిర్లక్ష్యం వహించకుడా బాబు పాలనలో వెయ్యి రోగాలకు ఆరోగ్యశ్రీ వర్తింప చేస్తే మన ప్రభుత్వం వచ్చాక 3 వేల రోగాలకు వర్తింప చేశామన్నారు. 18 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తే పక్కద ఉన్న ఆదోని-ఎమ్మిగనూరు మధ్యలో మెడికల్ కళాశాల ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. నాటి ప్రభుత్వం 108,104 వాహనాలు డిజిల్ వేసే ఖర్చులు కూడా భరించలేదన్నారు. మన ప్రభుత్వంలో కొత్త వాహనాలను పెంచి ప్రజారోగ్యం పట్ల శ్రద్ద వహించామన్నారు. ఏదైనా శాస్త్ర చికిత్స చేయించుకున్న వారికి ఎన్ని నెలలు విశ్రాంతిలో వుంటే అన్ని నెలలో రూ. 5 వేల ప్రకారం ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో విలేజ్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్లను ఏర్పాటు చేసి జగనన్న ఆరోగ్య సురక్షతో ఉచితంగా మందులు, ఆరోగ్య పరీక్షలు చికిత్సలు చేయించడం జరుగుతుందన్నారు.

**★ ఇది రైతన్నల ప్రభుత్వం**

మీ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతన్నల ప్రభుత్వంగా పాలన ముందుకు తీసుకుపోతున్నామని, రైతు భరోసా, రైతులకు సున్నా వడ్డీ, పంటలకు బీమా వంటి అందించడమే కాక గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి మీ దగ్గరకే విత్తు, మందులు అందించడం జరుగుతుందన్నారు. అక్కడ ఉన్న ఉద్యోగులు వ్యవసాయ సలహాలు అందించి రైతాంగాన్ని ఎప్పటికప్పుడు మేలు కోల్పుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు చల్లబోయిన వేణుగోపాల్, బుగ్గన రాజేంంద్ర నాథ్ రెడ్డి, గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యేలు ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, సాయిప్రసాద్‌రెడ్డి, బాలనాగిరెడ్డి, హాఫీజ్‌ఖాన్, ఎంపీ సంజీవ్‌కుమార్, వైసీపీ జిల్లా అధ్యక్షులు బి.వై రామయ్య, వైసీపీ జిల్లా పరిశీలకులు రామసుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షులు పాపిరెడ్డి, టీటీడీ బోర్డు డైరెక్టర్ సీతారామిరెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, రాష్ట్ర వీరశైవలింగాయత్, కుర్ణి కార్పొరేషన్ చైర్మన్లు వై. రుద్రగౌడ్, బుట్టా శారదమ్మ, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కేడిసిసి చైర్మన్ విజయమనోహరి, మున్సిపల్ చైర్మన్ రఘు, వైసీపీ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, వై. ప్రదీప్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కమిషన్ల కోసం పనిచేస్తున్న ప్రజాప్రతినిధులు

**కృష్ణ బోర్డు విశాఖపట్నం తరలింపు తగదు..**



రచ్చబండలో మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసిపి ప్రజాప్రతినిధులు కమి షన్ల కోసం పనిచేస్తున్నారని రాష్ట్ర మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. గురువారం చాగలమర్రి మండల పరిధిలోని పెద్ద వంగలి గ్రామంలో బాబుకు తోడుగా మేము సైతం లో కార్య క్రమంలో భాగంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని హజరత్ శ్రీ దస్తగిరి స్వామి కి చంద్రబాబు ఆరోగ్యంగా సురక్షితంగా మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేక ఫాతిహాల్ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని రచ్చబండ కార్యక్రమాన్ని ఆమె నిర్వహిం చారు. బ్రిటిష్ పాలనను తలదన్నేలా రాష్ట్రంలో రాక్షస పాలన కొన సాగుతుందన్నారు. ఈ పాలను బట్టి చూస్తే మళ్లీ బ్రిటిష్ ప్రభుత్వం వచ్చేలాగా ఉందన్నారు. ఈ పాలనకు చరమ గీతం పాడక పోతే రైతులు నిరుద్యోగులు వ్యవసాయ కూలీ లు ఇబ్బంది పడతారన్నారు. కృష్ణ బోర్డు నీటి యాజమాన్యమును విశాఖపట్నం తరలిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ బోర్డును తరలిస్తే ముఖ్యమంత్రి ఇంటి వద్ద ధర్నా చేసేందుకు కూడా వెనుకాడమన్నారు. కృష్ణా నీటిని అధికభాగం తెలంగాణకు కేటాయి ంచాలని చూస్తున్న రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు ,మంత్రులు ఎవరు పట్టిం చుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇదే జరుగుతే రాయల సీమ వాసులు పొలాలు వదిలేసి ఇతర ప్రాంతాలకు వలస పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కిందికి వందల క్యూసెక్కులు తరలిస్తున్న మన జిల్లా ప్రతి ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకోక పోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో అత్యధిక శాతం రైతులు ఆత్మహత్యలు చేసుకు నేది పులివెందుల ప్రాంతంలోనే అన్నారు. ఇక నైనా రైతులు ప్రజలు ఈ దుష్టపాలను గమనించి రానున్న ఎన్నికల్లో టిడిపికి పట్టం కడితే అందరూ సుఖసంతోషాలతో ఉంటారని ఆమె కోరారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేసి దానికోసం వ్యతిరేకిస్తూ నిరసనలు ధర్నాలను శాంతియుతంగా చేస్తున్నారు టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయ డంసరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, టిడిపి నాయకులు రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ భాష, ఐటీడీపీ ఉపాధ్యక్షురాలు శజ్జారెడ్డి చల్లనాగరాజు, కొలిమి హుస్సేన్ వలి పాల షరీఫ్, ముల్లా మహబూబ్బిరా, కామి శెట్టి నరసింహులు, నరసయ్య, నాగేంద్ర కుమార్ యాదవ్, సుబ్ర హ్మణ్యం, సూర్యుడు, గురు శేఖర్ రెడ్డి సంజీవరెడ్డి,శేఖర్‌రెడ్డి, సురేష్ కుమార్‌రెడ్డి, గోపాల్, నరసింహారె డ్డి, వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి, గుత్తి నరసింహుడు, బషీర్, అజీమ్ అక్బర్, గఫార్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు న్యాయం కావాలంటూ భిక్షాటన



భిక్షాటన చేస్తున్న టీడీపీ నాయకులు

**కర్నూలు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసన గా కర్నూల్లో టిడిపి నేతలు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. నియోజకవర్గ టిడిపి ఇంచా ర్జి టి.జి భరత్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట బిక్షాటన చేపట్టారు. రోడ్డుపై నిలబడి చంద్రబాబుకు న్యాయం కావాలంటూ బిక్షం ఎత్తుకున్నారు. అటు వైపుగా వెళ్తున్న వాహనదారులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అన్యాయంగా అరెస్టయ్యారని చెప్పారు. ఆయనకు న్యాయం కావాలని తాము కోరుతున్నామన్నారు. రాజకీయంగా ఆయ న్ను ఎదుర్కోలేకనే కేసులతో ఇబ్బందులు పెడుతున్నారని టిడిపి నేతలు అన్నారు. ఎప్పటి కైనా న్యాయమే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాగ రాజు యాదవ్, అబ్బాస్, ముంతాజ్, సత్రం రామక్రిష్ణుడు, ఈశ్వర్, రాజశేఖర్ యాదవ్, మోహన్, శ్రీనివాసులు, రమీజ్, సుందరరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంకు ఘనస్వాగతం పలికిన తెర్నేకల్లు సురేంద్రరెడ్డి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలో జగనన్న చేదోడు నాల్గవ విడత నగదు పంపిణీలో భాగంగా గురువారం కర్నూలుకు వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి వైసీపీ రాష్ట్ర నాయకులు, కర్నూలు జిల్లా జేసీఎస్ కో–ఆర్డినేట ర్ తెర్నేకల్లు సురేంద్రరెడ్డి ఘనస్వాగతం పలికా రు. ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో సీఎంను మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు.



సీఎం జగన్‌కు పూలబొకే అందజేస్తున్న దృశ్యం

# బీసీలు గర్వపడేలా కుల గణన చేయబోతున్నాం

★ పేదల పెన్నిధి సీఎం వైఎస్. జగన్మోహన్‌రెడ్డి
★ మంత్రి చెల్లుబోయిన



మాట్లాడుతున్న మంత్రి చల్లబోయిన

**ఎమ్మిగనూరు టౌన్ , మేజర్‌న్యూస్ :**

రాష్ట్రంలో పేదల కష్టం చూసి కల్మషనం లేనిపా లన అందింస్తున్న మన సీఎం జగన్మోహన్ రెడ్డి మాదిరిగా ఏ పాలకుడు కూడా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఆదుకున్న దాఖలాలు లేవని, బీసీలు గర్వపడేలా కుల గణన చేపట్టడం జరుగుతుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల స్వామి పేర్కొన్నారు. జగనన్న చోదోడు ఎమ్మిగనూరు లో సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. బీసీ కులాల కార్పొరేషన్లను బలోపేతం చేసి మంచి నాయకత్వ లక్ష్యణాలతో పాలన అందిస్తున మన సీఎం జగన్‌కే దక్కిందన్నారు. నాయీబ్రహ్మణులు, రజకులను కుల వివక్షకు గురికాకుండి ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చార న్నారు. ప్రతి బడుగు బిడ్డ విద్యవేతలు కావాలని లక్ష్యంతో ప్రభుత్వ బడులల్లో మంచి విద్యను అందించడం జరుగుతుందన్నారు. అమ్మ ఓడి పథకం ప్రతి విద్యార్ధి విద్యాభివృద్ధికి పాటు పడుతున్నారని, వైఎస్ఆర్ పాలనలో ఫీజ్‌రియింబర్స్ అమలు పరుస్తే చంద్రబాబు దాన్ని నీరుగారించారన్నారు. బిసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చేసిన మేలు మరిచిపోకుండా 2024 ఎన్నికల్లో జై జగన్ అంటూ నినంది ద్దాం అంటూ పిలుపునిచ్చారు.

# సీఎంకు స్వాగతం పలికిన డీఐజీ, జిల్లా ఎస్పీ





సీఎంను స్వాగతం పలుకుతున్న దృశ్యాలు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** జగనన్న చేదోడు నాల్గవ విడత నగదు పంపిణీలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి గురువారం కర్నూలు జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో కర్నూలు రేంజ్ ఇన్‌చార్జి, అనం తపురం రేంజ్ డీఐజీ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చాలు అందజేశారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌కు ఘనస్వాగతం



సీఎంకు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ ,



సీఎంకు స్వాగతం పలుకుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన,



సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్సీ ఇసాక్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి గురువారం ఓర్వకల్లుకు విమానా శ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ జి.సృజన, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేలు రవిచంద్రకిషోర్ రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, సుధాకర్, హఫీజ్ ఖాన్, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఆర్థర్, గంగుల బిజేంద్రరెడ్డి, ఆర్డీవో హరిప్రసాద్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, ఓర్వకల్లు తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ విద్యాసాగర్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు నుంచి ఉదయం 10.12గంటల కు హెలికాప్టర్‌లో ఎమ్మిగనూరు హెలిప్యాడ్‌కు బయలుదేరి వెళ్లారు. ఎమ్మిగనూరులో జగనన్న చేదోడు కార్యక్రమం ముగించుకొని సీఎం తిరిగి ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు సాయంత్రం 4.10గంటలకు చేరుకున్నారు. అనంతరం సాయంత్రం 4.22గంటలకు ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టుకు తిరుగు ప్రయాణమయ్యారు.







సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే సుధాకర్,సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే కాటసాని,సీఎంకు స్వాగతం పలుకుతున్న మాజీ ఎంపి గంగుల

# అర్హులైన లబ్ధిదారుల ఖాతాలకు నగదు జమ



చేదోడు కార్యక్రమాన్ని వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జగనన్న చేదోడు పథకం కింద జిల్లాలో 14,034మంది అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో రూ.14,30, 40,000లు రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్‌నొక్కి జమ చేశారని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. గురువారం ఎమ్మిగనూరు నుంచి రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న చేదోడు పథకంను ప్రారంభించారు. ఈకార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రజక సంఘ డైరెక్టర్ వెంకటలక్ష్మి తదితరులు వీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న చేదోడు పథకం కింద జిల్లాలో నాలుగో విడతలో ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున 14304 మంది అర్హులైన లబ్ధిదారుల ఖాతాలలో రూ.14,30,40,000లు రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేశారన్నారు. జిల్లాలోని ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో 2,820మందికి రూ.2కోట్ల 82లక్షలు, బనగానపల్లెలో 3163మందికి రూ.3కోట్ల 16లక్షల 30వేలు, డోన్‌లో 1687మందికి రూ.కోటి 68లక్షల 70వేలు, నందికొట్కూరులో 1417మందికి రూ.కోటి 41 లక్షల 70వేలు, నంద్యాలలో 2999మందికి రూ.2కోట్ల 99లక్షల 90వేలు, శ్రీశైలంలో 1519 మందికి రూ.కోటి 51లక్షల 90వేలు, పాణ్యంలో 699మందికి రూ.69లక్షల 90వేలు వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అనంతరం చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.